COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 11 అక్టోబర్, 2021.

## కేంద్ర ప్రభుత్వం బొగ్గు సరఫరా చేసి విద్యుత్ బ్లాక్ అవుట్‌ను నివారించాలి

రాష్ట్రంలోని అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు కేంద్రప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన బొగ్గు సరఫరా చేసి విద్యుత్ బ్లాక్‌అవుట్‌ను నివారించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

దేశంలో మున్నెన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత నెలకొనడం, పర్యవసానంగా దేశ రాజధాని ఢిల్లీతో సహా పలు రాష్ట్రాలు విద్యుత్ బ్లాక్‌అవుట్ ముంగిట నిలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. దేశంలోని 70 శాతం థర్మల్ కేంద్రాలకు బొగ్గు నిల్వలు కేవలం 3-4 రోజులకే ఉన్నాయని సమాచారం. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారు రెండు రోజులకు మాత్రమే సరిపడా బొగ్గు థర్మల్ కేంద్రాలలో ఉందని లేఖ వ్రాశారు. ఢిల్లీ, ఇంకొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా బొగ్గు సరఫరా చేయాలని కోరుతూ కేంద్రానికి లేఖలు వ్రాశారు. ఇప్పుడిప్పుడే కరోనా నుండి కోలుకుని, సాధారణ ఆర్థిక కార్యకలాపాలు పట్టాలెక్కుతున్నాయి. వరి పొట్ట దశలో ఉంది. నీరు ఎక్కువగా కావలసిన కాలమిది. మరోవైపు ప్రజలంతా పండగల సందడిలోనూ ఉన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాలకు విద్యుత్ కొరత, కోత విధిస్తే సంక్షోభం మరింత తీవ్రమవుతుంది.

బొగ్గు కొరత కొట్టొచ్చినట్టు కనబడినా తగినన్ని నిల్వలున్నాయని కేంద్ర విద్యుత్ మంత్రి అవాస్తవాలు చెప్పడం బాధ్యతారాహిత్యం. ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వం వెంటనే కదిలి థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును యుద్ధ ప్రాతిపదికన సరఫరా చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది. విద్యుత్ బ్లాక్‌అవుట్‌ను నివారించాలని, ప్రజలను, పరిశ్రమలను, ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టకుండా కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతోంది. ఈ దిశగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వమే ఒత్తిడి తీసుకురావాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి విజ్ఞప్తి చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి